


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక : 244 | శుక్రవారం 05- సెప్టెంబర్ 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695



# వరద బాధితులకు అండగా ఉంటాం

- వరద నష్టానికి శాశ్వత పరిష్కారాలు తీసుకువస్తాం
- పంట నష్టాలపై ప్రత్యేక నిధులు మంజూరు చేస్తాం
- దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జులకు శాశ్వత మరమ్మత్తుల ప్రణాళికలు సిద్ధం చేయండి: అధికారులకు ఆదేశాలు
- కోడంగల్‌కు ఎంత సాయం చేస్తానో , కామారెడ్డికీ అదే స్థాయిలో సహాయం చేస్తాం
- నష్టపోయిన రైతులకు పరిహారం తప్పకుండా అందుతుంది
- బ్రిడ్జి కమ్ బ్యారేజీ లేదా చెక్ డ్యామ్ నిర్మాణంపై సీఎం ఆలోచన
- వందేళ్లలో ఎన్నడూ లేని వరద – సీఎం రేవంత్ రెడ్డి
- కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలు పరిశీలించిన సీఎం

**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారీ వర్షాలు, వరదల వల్ల నష్టం జరిగిన చోట శాశ్వత పరిష్కారం చూపేందుకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల పంట పొలాల్లో ఇసుక మేటలను తొలగించేందుకు ప్రత్యేకంగా నిధులను మంజూరు చేస్తామని చెప్పారు. రోడ్లు, పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించిన ముఖ్యమంత్రి గారు స్థానికులతో మాట్లాడారు. కొడంగల్‌కు ఎంత మేరకు సాయం చేస్తానో కామారెడ్డి జిల్లాకు కూడా అంత సాయం చేస్తానని మాటిచ్చారు. వరద నష్టంపై గ్రామాల వారిగా అంచనాలు రూపొందించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని చెప్పారు. దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జీలు, మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టు లతో పాటు పంట నష్టానికి సహాయం అందిస్తామన్నారు. ఇటీవలి భారీ వర్షాల కారణంగా కామారెడ్డి జిల్లాలో దెబ్బతిన్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి పర్యటించారు.

## ఆ నిర్ణయంతో రాష్ట్ర రైతులకు నష్టం: భట్టి



**న్యూస్ డెస్క్ 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. గురువారం ఢిల్లీలో సీతామన్ తో భేటీ అయి రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై విజ్ఞప్తులు చేశారు. పామాయిల్ పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని నిర్మలాసీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు.


## నేను అందుకే బీఆర్ఎస్ నుంచి బయటకి వచ్చా



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ నుంచి పలువురు నేతలు బయటకి వచ్చింది కేసీఆర్, కేటీఆర్ వల్లేనని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కవిత చెప్పినట్లు హరీష్‌రావు వల్ల ఎవరూ పార్టీని వీడలేదని, కేవలం కేసీఆర్, కేటీఆర్‌ల వల్లే పార్టీనే వీడారన్నారు. గురువారం ఓ ఛానెల్ తో మాట్లాడిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. 'కేసీఆర్, కేటీఆర్ అహంకారం, అవినీతి వల్లే నేను బీఆర్ఎస్ నుంచి బయటకొచ్చాను. కంట్రోల్ మొత్తం కేసీఆర్, కేటీఆర్ చేతిలోనే ఉంది. కవిత ఏమైనా సుద్ధపుసనా.. ఆమె అవినీతి చేయలేదా?, కాళేశ్వరం అవినీతి మొత్తం కేసీఆర్‌దే. హరీష్ కూడా కేవలం సంతకాలు చేయడానికే పరిమితం. రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ ఒక్కటే సీబీఐకి ఇచ్చారు.

## ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారిణి..

- కలెక్టరేట్‌లోనే లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టివేత



**న్యూస్ డెస్క్ 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని కోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు

## యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ క్యాబినెట్ ఆమోదం..

### రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఏపీ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. యూనివర్సల్ హెల్త్ పాలసీ కి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరిగింది . ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

## సెప్టెంబర్ 7 ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం

**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సంపూర్ణ చంద్రగ్రహణం సెప్టెంబర్ 7వ తేది ఆదివారం ఏర్పడనుంది. చంద్రగ్రహణ సమయంలో ... చంద్రుడు భూమి నీడలో పూర్తిగా ఉంటాడు. ఈ చంద్రగ్రహణం కొన్ని నగరాల్లో సంపూర్ణంగా కనిపించనుంది.



## తండ్రి పాశవికత్వం.. ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆపై తానూ ఆత్మహత్య



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ సమీపంలో ఏపీలోని ప్రకాశం జిల్లా ఎర్రగుంట్ల పాలెం మండలం బోయలపల్లి గ్రామానికి చెందిన గుప్త వెంకటేశ్వర్లు(35) డెడ్ బాడీ లభ్యమైంది. ఆత్మహత్యకు ముందు అతను తన ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించేసి చంపేశాడు. ఆ తర్వాత ఆత్మహత్య చేసుకుని ప్రాణం తీసుకున్నాడు. పూర్తిగా దహనమైన స్థితిలో చిన్నారుల మృతదేహాలను పోలీసులు గుర్తించారు. ఆగస్ట్ 31న ఉప్పునుంతల మండలం సూర్యతండా సమీపంలో వెంకటేశ్వర్లు తన చిన్న కూతురు వర్షిణి, కొడుకు శివధర్మపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఆ తర్వాత కల్వకుర్తి మండలం తాండ్ర సమీపంలో పెద్ద కూతురు మోక్షితను కూడా పెట్రోల్ పోసి నిప్పంటించి చంపేశాడు. పిల్లలు ముగ్గురిని చంపేశాక కల్వకుర్తి టౌన్‌కు వెళ్లాడు. పురుగుల మందు కొనుక్కుని తాగి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు.

## మేం హామీని నిలబెట్టుకున్నాం

### : మంత్రి పొంగులేటి

- గ్రామస్థాయిలో రెవెన్యూ సేవల పునరుద్ధరణకు జీపీవోలు సిద్ధం: నియామక పత్రాల పంపిణీకి సీఎం సిద్ధం
- వీఆర్వో - వీఆర్ఏ వ్యవస్థ రద్దు వల్ల ప్రజలకు నష్టం
- భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం: సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నాం
- రెవెన్యూ వ్యవస్థ బలోపేతంపై మంత్రి పొంగులేటి



## బీజేపీలో అవినీతి పరులకు స్థానం లేదు.. కవితను పార్టీ లోకి తీసుకోము..



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కవిత, బీఆర్ఎస్ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో అవినీతి పరులకు స్థానం లేదని కవితని పార్టీ లోకి తీసుకోమని స్పష్టం చేశారు. గబ్బర్ సింగ్ టాక్స్ అన్న వారి తలలో మెదడు లేదు పెండ ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే.. ఆ రెండు పార్టీ లు అన్నదమ్ములు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు సంబంధించి కేవలం బ్యారేజీలపైనే కాదు.. మొత్తం ప్రాజెక్ట్ మీద సీబీఐ విచారణ జరపాలన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. కవిత గురించి ఎక్కువగా ఆలోచించొద్దని తెలిపారు. యూరియా కొరతపై స్పందించిన ఆయన.. కాంగ్రెస్ పొరపాటు వల్లనే తెలంగాణలో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు.

## కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు

- బీఆర్ఎస్‌కు కవిత నష్టం చేసింది .. కేసీఆర్ నిర్ణయం సబబే
- హరీష్ రావుపై అనుచిత వ్యాఖ్యలు అశోభనీయం
- కవిత మాటలు కాంగ్రెస్ దురుద్దేశాలకు లబ్ధి : సీఎం రేవంత్ డైరెక్షన్‌లోనే పనిచేస్తున్నారన్న ఆరోపణ : మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి



## ఆ సన్నాసులకు చెప్పులతో సన్మానం చేస్తాము

- కేసిఆర్ ను ఓడించమని హరీష్ రావు నాకు ఫోన్ చేసారనేది అవాస్తవం
- రాజకీయాల్లో నిలదొక్కుకునేందుకే ఆ నాడు ఆలా మాట్లాడాను –వంటేరు ప్రతాప్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గతంలో హరీష్ రావుపై చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి స్పందించారు. కేసీఆర్‌ను ఓడించాలని హరీష్ రావు తనకు ఫోన్ చేసినట్టు వంటేరు ప్రతాప్ రెడ్డి గతంలో ఓ సమావేశంలో చెప్పారు. అదే విషయాన్ని నిన్న కవిత మీడియా సమావేశంలో చెప్పగా వంటేరు వీడియో నెట్టింట వైరల్ గా మారింది. కాగా ఆ వీడియోపై గురువారం ఆయన స్పందించారు. ఆ రోజుల్లో రాజకీయాల్లో నిలదొక్కుకునేందుకే వాస్తవాలు కాకపోయినా హరీష్ రావుపై విమర్శలు చేశానని చెప్పారు.

# యూనివర్సల్ హెల్త్ పాలసీకి ఏపీ క్యాబినెట్ ఆమోదం.. రూ. 25 లక్షల వరకు ఉచిత వైద్యం

ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం కింద యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీని ద్వారా ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ.25లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలయ్యేలా నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమా అందేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది.

2,493 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్యసేవ హైబ్రిడ్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్ చేయనున్నారు. రూ.2.5 లక్షలలోపు వైద్య చికిత్సల క్లెయిమ్‌లు ఇన్సూరెన్స్ కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానం రూపొందించారు. రూ.2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా నూతన విధానాన్ని తీసుకొస్తున్నారు.

కొత్తగా 10 వైద్య కళాశాలలకు ఆమోదం

మరోవైపు కొత్త వైద్యశాలల విషయంలోనూ మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్ఎఫ్‌పీ జారీ చేసేందుకు మంత్రివర్గం అనుమతి ఇచ్చింది.

# నేను అందుకే బీఆర్ఎస్ నుంచి బయటకి వచ్చా'

**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** బీఆర్ఎస్ నుంచి పలువురు నేతలు బయటకి వచ్చింది కేసీఆర్, కేటీఆర్ వల్లేనని బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కవిత చెప్పినట్లు హరీష్‌రావు వల్ల ఎవరూ పార్టీని వీడలేదని, కేవలం కేసీఆర్, కేటీఆర్‌ల వల్లే పార్టీనే వీడారన్నారు. గురువారం ఓ ఛానెల్ తో మాట్లాడిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.. 'కేసీఆర్, కేటీఆర్ అహంకారం, అవినీతి వల్లే నేను బీఆర్ఎస్ నుంచి బయటకొచ్చాను. కంట్రోల్ మొత్తం కేసీఆర్, కేటీఆర్ చేతిలోనే ఉంది. కవిత ఏమైనా సుద్ధపుసనా.. ఆమె అవినీతి చేయలేదా?, కాళేశ్వరం అవినీతి మొత్తం కేసీఆర్‌దే. హరీష్ కూడా కేవలం సంతకాలు చేయడానికే పరిమితం. రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ ఒక్కటే సీబీఐకి ఇచ్చారు. కాళేశ్వరం మొత్తం సీబీఐకి ఇవ్వాలి . కవితను బీజేపీ వైపు కూడా చూడనివ్వం. తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత ప్రాజెక్ట్ కడతానని రేవంత్ రెడ్డి ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నా. ప్రాణహిత జలాలు చేవెళ్ల వరకు తేవడం తెలివి తక్కువతనమే. ఎకరాకు రెండు లక్షలకు పైగా ఖర్చు చేసి చేవెళ్ల కు నీళ్ళిచ్చే బదులు... చేవెళ్ల రైతులకు ఎకరాకు 20 వేల రూపాయల రైతుబంధు ఇవ్వాలి' అని అన్నారు.

# ఆ సన్నాసులకు చెప్పులతో సన్మానం చేస్తాము

**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గతంలో హరీష్ రావుపై చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి స్పందించారు. కేసీఆర్‌ను ఓడించాలని హరీష్ రావు తనకు ఫోన్ చేసినట్టు వంటేరు ప్రతాప్ రెడ్డి గతంలో ఓ సమావేశంలో చెప్పారు. అదే విషయాన్ని నిన్న కవిత మీడియా సమావేశంలో చెప్పగా వంటేరు వీడియో నెట్టింట వైరల్ గా మారింది. కాగా ఆ వీడియోపై గురువారం ఆయన స్పందించారు. ఆ రోజుల్లో రాజకీయాల్లో నిలదొక్కుకునేందుకే వాస్తవాలు కాకపోయినా హరీష్ రావుపై విమర్శలు చేశానని చెప్పారు.ఆ విమర్శలు అవాస్తవం అని అన్నారు. తనది తప్పు అని అప్పుడే ఒప్పుకున్నానని చెప్పారు. కొందరు దద్దమ్మలు ఆ పాత వీడియోలను ఇప్పుడు తిప్పుతున్నారని.. ఆ సన్నాసులకు చెప్పులతో సన్మానం చేస్తామని హెచ్చరించారు. అప్పుడు మల్లన్న సాగర్ విషయంలో కూడా తాను తప్పుగా మాట్లాడానని చెప్పారు. హరీష్ రావు దగ్గర మీరు చేసింది కరెక్ట్ నేను చేసింది తప్పు అని అప్పుడే ఒప్పుకున్నానని తెలిపారు. అప్పుడు తాను కాంగ్రెస్ పార్టీలో ఉండి మల్లన్నసాగర్ మీద కొట్లాడినా కూడా తప్పు ఒప్పుకున్నానని చెప్పారు.

# ఏసీబీకి చిక్కిన మరో అవినీతి అధికారిణి..



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో యాంటి కరప్షన్ బ్యూరో (ఏసీబీ) దూకుడు పెంచింది. వేలకు వేలు జీతాలు వస్తోన్న అడ్డదారుల్లో లంచాలు తీసుకుంటున్న అవినీతి అధికారుల భరతం పడుతున్నారు. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులకు మరో అవినీతి అధికారిణి చిక్కారు. పని కోసం వచ్చిన ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు.వివరాల ప్రకారం.. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు జిల్లా మత్స్య శాఖ అధికారిణి ఎం.చరిత రెడ్డి. ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీలో కొత్త సభ్యుల పేర్ల నమోదుకు అవకాశం కల్పించడం కోసం ఓ వ్యక్తి దగ్గర లంచం డిమాండ్ చేశారు చరిత రెడ్డి. ఈ క్రమంలో గురువారం బాధితుడి నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా చరిత రెడ్డిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. అనంతరం ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆ తర్వాత ఏసీబీ కోర్టులో హాజరుపర్చి న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించారు.

# ఎస్ఎల్‌బీసీ పనులు ఒక్క రోజు కూడా ఆలస్యం కావొద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఎస్ఎల్‌బీసీ కేవలం నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణకే అత్యంత కీలకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్ఎల్‌బీసీ పనులు మళ్లీ ప్రారంభించే కార్యాచరణపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఖర్చు లేకుండా నీళ్లు ఇచ్చే అవకాశం ఈ ప్రాజెక్టు ద్వారా ఉందన్నారు. 2027 డిసెంబరు 9లోపు ఎస్ఎల్‌బీసీ పూర్తి చేసి తెలంగాణ ప్రజలకు అంకితమివ్వాలని సీఎం అన్నారు.

" శ్రీశైలం నుంచి అక్కంపల్లి వరకు ఉన్న సమస్యలపై సమాచారం ఇవ్వాలి. వివరాలు ఇస్తే ఒక్క సమావేశంలో సమస్యలు పరిష్కారం చేస్తాం. అటవీశాఖ అనుమతులపై ప్రత్యేకదృష్టి పెట్టాలి. ప్రాజెక్టు పనులు ఒక్కరోజు కూడా ఆలస్యం కావొద్దు. గ్రీన్ ఛానల్‌లో నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సొరంగం పనుల కోసం కాంట్రాక్టు సంస్థ పరికరాలను సిద్ధం చేసుకోవాలి. సొరంగం తవ్వకంలో సింగరేణి నిపుణుల సేవలను వాడుకోవాలి" అని సీఎం సూచించారు. నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఇరిగేషన్‌శాఖ ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.

# కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఎమ్మెల్సీ కవిత విషయంలో పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేసి కవిత తనకు తానే గొయ్యి తవ్వుకున్నారు అని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. గత రెండు, మూడు రోజులుగా కవిత మాట్లాడుతున్న మాటలు చూస్తున్నాం. పార్టీ అధినేత కేసీఆర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. కవిత తన తీరుతో పార్టీ కి ఎంతో నష్టం చేశారు. బీఆర్ఎస్‌కు సంపద లాంటి వ్యక్తి హరీష్ రావు.. ఆయనను బలహీనపరిచేలా వ్యాఖ్యలు చేస్తే తెలంగాణకు నష్టం కాదా..? అని ఆమె ప్రశ్నించారు.

కార్యకర్తగా, నేతగా, మంత్రిగా, ఎమ్మెల్యేగా అందరికీ అందుబాటులో ఉండి పనులు చేసిన వ్యక్తి హరీష్ రావు. నాడు హరీష్ రావు పనితీరును పొగిడిన వారే నేడు ఆరోపణలు చేస్తున్నారు. వారికి ఎలా మనసు ఒప్పుతుందో అర్థం కావడం లేదు. ఈటెల రాజేందర్ పార్టీ నుండి వెళ్లిపోవడంలో హరీష్ రావు పాత్ర లేదు. కాళేశ్వరం ఎత్తిపోతల మీద శాసనసభలో హరీష్ రావు కాంగ్రెస్ డొల్లతనాన్ని ఎండగట్టారు. కవిత హరీష్ రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉందని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.

పేగు బంధం కన్నా తనను నమ్ముకున్న కోట్లాది ప్రజలే, పార్టీ శ్రేణులు ముఖ్యమని కేసీఆర్ నిరూపించారు. పార్టీ తర్వాతే ఎవరైనా అని కేసీఆర్ సందేశం ఇచ్చారు. పార్టీ నుండి సస్పెండ్ అయినా కవిత మాటలు అర్థ రహితం.. తీవ్రంగా ఖండిస్తున్నాం. కవిత వ్యాఖ్యలను తన విజ్ఞతకు వదిలేస్తున్నాం. ఇంకోసారి హరీష్ రావు గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో కవిత పని చేస్తున్నారు. పార్టీ ఉంటె ఎంత పోతే ఎంత అని కవిత మాట్లాడొచ్చా..? కవితనే కేసీఆర్‌కు మచ్చ తెచ్చిందని ప్రజలు భావించారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయం గొప్పది అని పద్మా దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.

# మేం హామీని నిలబెట్టుకున్నాం: మంత్రి పొంగులేటి

**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రాష్ట్రంలో గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీని గ్రామపాలనాధికారుల(జీపీవో) నియామకంతో నిలబెట్టుకున్నామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ సమస్యలపై తెలంగాణ ప్రజానీకానికి, రైతాంగానికి మరింత మెరుగైన సేవలందించడానికి రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రెవెన్యూ సేవలను గ్రామ స్థాయి వరకు అందించడానికి జీపీవో సేవలను ఒకటి, రెండు రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ నెల 5న శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సాయంత్రం 4 గంటలకు జీపీవోలకు హైటెక్స్‌లో నియామక పత్రాలను అందజేయనున్నట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. జీపీవోలుగా విధులు నిర్వహించడానికి ఆసక్తి చూపిన వీఆర్వో, వీఆర్ఏలకు రెండు విడతల్లో నిర్వహించిన రాత పరీక్షల్లో 5,106 మంది ఎంపికయ్యారని మంత్రి తెలిపారు. వీరి రాకతో గ్రామ స్థాయిలో ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత బాగా అందుతాయన్నారు.

ఆనాటి ప్రభుత్వ పెద్దలు చెబితే వినలేదన్న అక్కసుతో వీఆర్వో, వీఆర్ఏల వ్యవస్థను రద్దు చేశారని, ఈ చర్య వలన గ్రామీణ ప్రాంతాల్లో సామాన్యులకు రెవెన్యూ సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెవెన్యూ సేవలు గ్రామ స్థాయి వరకు అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిపాలనాధికారులను నియమిస్తున్నామన్నారు. చారిత్రాత్మకమైన భూభారతి చట్టం ద్వారా రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టామన్నారు. రెవెన్యూ, సర్వే విభాగానికి మధ్య అవినాభావ సంబంధం ఉందని, సర్వే విభాగం బలోపేతం తోనే రెవెన్యూ వ్యవస్థలో మెరుగైన సేవలు అందించగలుగుతామన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని సర్వే విభాగాన్ని బలోపేతం చేస్తున్నామని, గత పదేళ్ళలో సర్వే విభాగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి చేసిన నేపథ్యంలో ఇందుకు అవసరమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను కూడా వచ్చే నెల మొదటి వారంలోగా అందుబాటులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మొదటి విడతలో 7 వేల మందికి శిక్షణ ఇవ్వడం, అర్హత పరీక్ష నిర్వహించడం పూర్తయినట్లు వివరించారు. 40 రోజుల పాటు నిర్వహిస్తున్న అప్రెంటిస్ శిక్షణ కూడా త్వరలో పూర్తి చేసుకోబోతున్నారని తెలిపారు. గత నెల 18వ తేదీ నుంచి రెండవ విడతలో మూడు వేల మందికి 21 జిల్లాల్లో శిక్షణ ప్రారంభించినట్లు తెలిపారు.

# సెప్టెంబర్ 7 ఆదివారం సంపూర్ణ చంద్ర గ్రహణం



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సంపూర్ణ చంద్రగ్రహణం సెప్టెంబర్ 7 వ తేది ఆదివారం ఏర్పడనుంది. చంద్రగ్రహణ సమయంలో ... చంద్రుడు భూమి నీడలో పూర్తిగా ఉంటాడు. ఈ చంద్రగ్రహణం కొన్ని నగరాల్లో సంపూర్ణంగా కనిపించనుంది. మరి హైదరాబాద్ లో కనిపిస్తుందా.. ఎక్కడెక్కడ కనిపిస్తుంది. గ్రహణాన్ని ఎలా చూడాలి... మొదలగు విషయాలనుఈ స్టోరీలో తెలుసుకుందాం. .

ఖగోళ శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం సెప్టెంబర్ 7న ఏర్పడే చంద్రగ్రహణం భారతదేశం అంతటా కనిపిస్తుంది. మరి హైదరాబాద్ లో చాలా స్పష్టంగా కనపడుతుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. చంద్రగ్రహణ సమయంలో ... చంద్రుడు భూమి నీడలో పూర్తిగా ఉంటాడు. అయితే వాతావరణం సరిగ్గా ఉంటే ఈ సంపూర్ణ చంద్రగ్రహణం భారతదేశంలో హైదరాబాద్ సహా 15 నగరాల్లో క్లారిటీగా చూడొచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

దక్షిణ భారతదేశం: చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి
ఉత్తర భారతదేశం: ఢిల్లీ, చండీగఢ్, జైపూర్, లక్నో
పశ్చిమ భారతదేశం: ముంబై, అహ్మదాబాద్, పూణే
తూర్పు భారతదేశం: కోల్‌కతా, భువనేశ్వర్, గౌహతి
మధ్య భారతదేశం: భోపాల్, నాగ్‌పూర్, రాయ్‌పూర్

చంద్రుడికి పూర్తిగా అడ్డు వస్తే.. సంపూర్ణ చంద్రగ్రహణం.. కొద్దిగా అడ్డుగా ఉంటే పాక్షిక చంద్రగ్రహణం ఏర్పడుతుంది. ఆదివారం ( సెప్టెంబర్7) సంపూర్ణ చంద్రగ్రహణం కావున చంద్రుడు ఎరుపు రంగులో మెరుస్తూ ఆకాశంలో కనువిందు చేయనున్నాడు. తరువాత క్రమంగా మళ్ళీ ప్రకాశిస్తుంది. తరువాత రేలీ స్కాటరింగ్ కారణంగా చంద్రుడు ఎరుపు రంగులో కనిపిస్తాడు . బ్లడ్ మూన్ సూర్యుని కాంతి .. భూమిపై పడినప్పుడు .. ఆ సమయంలో చంద్రుడికి.. సూర్యుడికి మధ్యలో భూమి వచ్చినప్పుడు చంద్రుడు ఎర్రగా కనిపిస్తాడు. అయితే సూర్యుడు.. చంద్రుడు.. భూమి కదలికలను బట్టి ఒక్కో సమయంలో ఒక్కో ప్రాంతంలో సంపూర్ణ చంద్రగ్రహణం కనువిందుచేస్తుంది.

చంద్రగ్రహణాన్ని ఎలా చూడాలి..

చంద్రగ్రహణాన్ని నేరుగా చూడవచ్చు. ఎలాంటి కళ్లజోడు.. రక్షణ పరికరాలు అవసరం లేదు.

బైనాక్యులర్లు లేదా టెలిస్కోప్ లో చూసినట్లైతే... చంద్రుని ఉపరితలంపై ఉండే వాటిని స్పష్టంగా చూడవచ్చు. క్రేటర్లు చంద్రుడిపై ఎలా ఉంటాయో టెలిస్కోప్ లను ఉపయోగించి చూడవచ్చు.

స్టెల్లారియం .. స్కైసఫారి వంటి యాప్‌లు దానిని గుర్తించడంలో సహాయపడతాయి.

# తండ్రి పాశవికత్వం.. ముగ్గురు పిల్లలపై పెట్రోల్ పోసి నిప్పంటించి ఆపై తానూ ఆత్మహత్య

వెల్దండ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాలుగు రోజుల క్రితం భార్య దీపికతో గొడవపడి ముగ్గురు పిల్లలు మోక్షిత(8), వర్షిణి(6), శివ ధర్మ(4)తో కలిసి వెంకటేశ్వర్లు బైకుపై డిండి ప్రాజెక్టుకు వెళ్లాడు. సీసీ టీవీ ఫుటేజీ పరిశీలించగా మూడు రోజులు డిండి, హాజీపూర్ గ్రామాల్లో తిరుగుతూ గడిపాడు. ఆ తరువాత వర్షిణి, శివధర్మను హాజీపూర్ పెట్రోల్ బంక్ దగ్గర వదిలి, పెద్ద కూతురు మోక్షితతో కలిసి వెల్దండ వైపు వెళ్లాడు. వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ శివారులో వెంకటేశ్వర్లు బుధవారం అనుమానాస్పదంగా చనిపోయి కనిపించాడు. వెంకటేశ్వర్లు డెడ్ బాడీ గురించి అతని భార్య దీపికకు సమాచారం ఇచ్చారు. కాగా, ఆమె నాలుగు రోజుల కింద భర్త, ముగ్గురు పిల్లలు కనిపించడం లేదని అక్కడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఘటనా స్థలానికి ప్రకాశం జిల్లా పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి భార్య దీపిక ఫిర్యాదు మేరకు వెల్దండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గురువారం ఈ కేసులో పిల్లల ఆచూకీ కూడా లభ్యమైంది.

# వరద బాధితులకు అండగా ఉంటాం



వరద ప్రభావిత ప్రాతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. నష్టపోయిన వారిని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుంది. అన్ని సమస్యలు పరిష్కరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పూర్తిస్థాయిలో వరదల నష్టాన్ని అంచనా వేయాలి. పంట నష్ట పోయిన రైతులకు పరిహారం అందిస్తాం. రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు కూడా అంచనాలు రూపొందించాలి" అని అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు. "వరదల వల్ల ఆస్తినష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రజలకు అండగా నిలిచారు. కష్టం వచ్చినప్పుడు అండగా ఉండే వారే నిజమైన నాయకుడు. ఎమ్మెల్యే లాగే కష్టాల్లో ఉన్నప్పుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. పోచారం ప్రాజెక్టు భారీ వరదను కూడా తట్టుకుని నిలబడి అందర్నీ కాపాడింది. తాత్కాలిక మరమ్మతులు చేశాం. అయితే ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించడానికే ఇక్కడికి వచ్చాం. నష్టపోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటాం.." అని ముఖ్యమంత్రి బాధితులకు భరోసానిచ్చారు. మొదట తాడ్వాయి మండలం ఎర్రపహాడ్ చేరుకున్న ముఖ్యమంత్రి గారు ప్రజాప్రతినిధులతో కలిసి వరదల వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలను పరిశీలించారు. వరదల వల్ల లింగంపేటలో దెబ్బతిన్న ఆర్ అండ్ బి బ్రిడ్జీని పరిశీలించారు. వరదలు వచ్చిన సందర్భంగా ఉత్పన్నమైన పరిస్థితులపై అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అక్కడ స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పరిస్థితిని పరిశీలించిన అనంతరం తాత్కాలిక మరమ్మతులతో కాకుండా బ్రిడ్జి నిర్మాణానికి పూర్తిస్థాయి ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం బ్రిడ్జి కమ్ బ్యారేజీ లేదా బ్రిడ్జి కమ్ చెక్ డ్యామ్ తరహాలో నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణానికి పూర్తి స్థాయి అంచనాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కామారెడ్డి జీఆర్ కాలనీ సందర్శించిన సందర్భంగా బాధితులతో మాట్లాడారు. మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, పశుసంపద కోల్పోయిన వారికి సాయం అందించాలని ఆదేశించారు. "భారీ వర్షాలు, వరదల వల్ల ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆస్తినష్టం జరిగినప్పటికీ అప్రమత్తంగా ఉండటం ప్రాణ నష్టం తగ్గించగలిగాం. వరదలు రాగానే క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కని, సలహాదారు షబ్బీర్ అలీని, ఎంపీ సురేష్ షెట్కర్‌ని, ఎమ్మెల్యేలను ఆదేశించాను. ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు చేశా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి వందశాతం ప్రభుత్వం కృషి చేస్తుంది. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, ఇతర సామగ్రిని అందించేందుకు చర్యలు తీసుకుంటాం.." అని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు.

# ఆ నిర్ణయంతో రాష్ట్ర రైతులకు నష్టం: భట్టి



**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిశారు. గురువారం ఢిల్లీలో సీతామన్ తో భేటీ అయి రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులు, రుణాలు తదితర అంశాలపై విజ్ఞప్తులు చేశారు. పామాయిల్ పై తగ్గించిన సుంకాల వల్ల రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని నిర్మలాసీతారామన్ దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న విద్యాసంస్థలకు ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్భంగా వినతిపత్రం అందజేశారు. కాగా మరికాసేపట్లో భట్టి విక్రమార్క కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కలవబోతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల సంభవించిన నష్టం వివరాలను అమిత్ షాక్ వివరించనున్నారు. కేంద్రం నుంచి పరిహారం కోరే అవకాశం ఉంది.

# బీజేపీలో అవినీతి పరులకు స్థానం లేదు.. కవితను పార్టీ లోకి తీసుకోము..

**న్యూస్ డెస్క్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కవిత, బీఆర్ఎస్ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఆమె బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీలో అవినీతి పరులకు స్థానం లేదని కవితని పార్టీ లోకి తీసుకోమని స్పష్టం చేశారు. గబ్బర్ సింగ్ టాక్స్ అన్న వారి తలలో మెదడు లేదు పెండ ఉందని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే.. ఆ రెండు పార్టీ లు అన్నదమ్ములు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కు సంబంధించి కేవలం బ్యారేజీలపైనే కాదు.. మొత్తం ప్రాజెక్ట్ మీద సీబీఐ విచారణ జరపాలన్నారు. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కుమ్మక్కయ్యాయని ఆరోపించారు. కవిత గురించి ఎక్కువగా ఆలోచించొద్దని తెలిపారు. యూరియా కొరతపై స్పందించిన ఆయన.. కాంగ్రెస్ పొరపాటు వల్లనే తెలంగాణలో ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు." కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ రేట్స్ తగ్గించి అన్ని వర్గాలకు పండుగ బహుమానం కేంద్రం ఇచ్చింది. మోడీ నేతృత్వంలో చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. పన్నుల వ్యవస్థను సరళీకరణ చేశారు. నిత్యావసర వస్తువులపై టాక్స్ ను జీరో చేశారు. మిడిల్ క్లాస్ ప్రజలకు ఎంతో ఊరట లభించింది. మోడీ, నిర్మల సీతారామన్ కి కృతజ్ఞతలు. జీఎస్టీ రేట్స్ తగ్గించినందుకు నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలకు పిలుపునిస్తున్నాం. రాష్ట్ర మంతటా కార్యక్రమాలు చేయాలి.. వన్ నేషన్ వన్ లా వైపు కూడా వెళ్తున్నాం.. ఎల్లుండి అమిత్ షా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి వేడుకల్లో పాల్గొంటారు. అమిత్ షా పార్టీ కార్యక్రమం ఇంకా ఫైనల్ చేయలేదు. అధికారిక కార్యక్రమంతో పాటు మోజమ్జాహి మార్కెట్ లో గణేష్ నిమజ్జన వేడుకల్లో పాల్గొంటారు." అని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు.

## స్మార్ట్ కిడ్జ్ లో ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం

### -విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### -ఘనంగా "టీచర్స్ డే"



**ఖమ్మం ఎడ్యుకేషన్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో గురువారం సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని పాఠశాలలో ఒకరోజు ముందుగా టీచర్స్ డే సందర్భంగా ఉత్సాహంగా స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి ఉదయం నుండి సాయంత్రం వరకు అన్ని తరగతులలో బోధన నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ గా, ఉపాధ్యాయులుగా, సబ్ స్టాఫ్ గా విద్యార్థులే విధులు నిర్వహించి తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. సాంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులు బోధన నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంది. చీరకట్టు, పంచ కట్టులు ధరించి తమ బోధన అనుభవాన్ని చూపడం అందర్నీ ఆకర్షించింది. పాఠశాలలోని 50 మంది విద్యార్థులు ఉపాధ్యాయు లుగా రోజంతా తరగతులు నిర్వహించారు. తొలుత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పాఠశాల కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. కరెస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల కంటే మహోన్నతమైనదని తెలిపారు. శిష్యులను తరతమ భేదాలు లేకుండా ఉన్నత స్థాయిలో రాణించేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దుతూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్నారని తెలిపారు. తమ శిష్యులు ఉన్నత స్థాయిలో ఎదిగినప్పుడు తొలుత సంబరపడేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. నూతన,ఆధునిక పరిజ్ఞానాన్ని నేర్చుకుంటూ ఉపాధ్యాయులు నేటి ఆధునిక కాలానికి అనుగుణంగా విద్యను అందిస్తూ దేశ, విదేశాలలో విద్యార్థులు అత్యుత్తమంగా ఎదిగేలా తీర్చిదిద్దుతున్నారని, ఇది కేవలం ఉపాధ్యాయ వృత్తికే సాధ్యమని వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకి బహుమతులు ప్రదానం చేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## త్రివేణి లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** సెప్టెంబర్ 5వ తేదీ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ప్రతి సంవత్సరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న సందర్భంగా ఈరోజు త్రివేణి పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సన్మానములు నిర్వహించడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులు వన్ డే టీచర్ లా యాక్ట్ చేసి తోటి విద్యార్థులకు క్లాసెస్ బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తమ సందేశంలో ఉపాధ్యాయుడు నిరంతరం వెలిగే కొవ్వొత్తి లాగా విద్యార్థుల జీవితాలలో వెలుగును నింపుతూ తాను కరిగిపోతున్నాడని ఉపాధ్యాయుల త్యాగం దేశ భవిష్యత్తు నిర్మాణమని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తమ ఉపాధ్యాయ బృందంలోని ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు అందర్నీ త్యాగమూర్తులుగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ , పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇన్చార్జి చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.



## టీ ఆర్ ఆర్ ఆర్థో హాస్పిటల్ లో గణేష్ వేడుకలు

### నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా అన్నదానం



**ఖమ్మం టౌన్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీ ఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ లో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో డా.లక్ష్మణ్ భక్తుల సేవాయార్థం స్వామివారి అన్న ప్రసాదములు అందించే దిశగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు క్లింటన్, శేషగిరిరావు, శీలంశెట్టి రమాదేవి తోట గోవిందమ్మ ఎక్స్ కార్పోరేటర్ లు తోటా రామారావు శీలంశెట్టి వీరభద్రం పాల్గొని భక్తులకు అన్న ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో ప్రతి ఇంట్లో జరిగే శుభకార్యంలో మొట్టమొదట వినాయకుడి పూజని చేసి జ్ఞానం, సంపద విజ్ఞానం వృత్తి చెందాలని భక్తులు వేడుకుంటారని అటువంటి మహిమగల దేవుడు విఘ్నేశ్వరుడని. వినాయక చవితి అంటే వయసుతో సంబంధం లేకుండా వాడవాడలా వినాయక మండపాలను ఏర్పాటు చేసి తొమ్మిది రోజుల నవరాత్రి ఉత్సవాలలో భక్తుల దైవదర్శన నిమిత్తం అనేక కార్యక్రమాలు కుంకుమ పూజ, సరస్వతీ పూజ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారని ఇటువంటి కార్యక్రమాలతో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక శోభను తీసుకొస్తున్నా యన్నారు. ఇటువంటి భక్తి పర్వమైన కార్యక్రమాన్ని నిర్వహించిన డా. తోట లక్ష్మణ్ ను అభినందిస్తూ ఆ స్వామివారి కృపాకటాక్షములతో మనమంతా ఆయురారోగ్యా లతో నిండు నూరేళ్లు ఉండాలని కోరారు. తదనంతరం డా. తోట లక్ష్మణ్ ఈ కార్యక్రమానికి విచ్చేసిన కార్పొరేటర్ లను శాలువాలతో సత్కరించారు. ఈ దైవభక్తి కార్యక్రమంలో పలు ఉత్సవ కమిటీ సభ్యులు చేతి కృష్ణ, వేల్పుల శీను, చింటూ, వంగాల వెంకట్, సంజీవరెడ్డి, నిరంజన్, రియాజ్, రామకృష్ణ, వెంకన్న, శ్రావణ్, బాబా, శివారెడ్డి, కిషన్ నాయక్, అజయ్ మరియు మహిళా కమిటీ సభ్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## గీటురాయి ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



**ఖమ్మం టౌన్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** జమాఅతె ఇస్లామి హింద్ స్థానిక కార్యాలయంలో సెప్టెంబర్ 1 నుండి 15 వరకు మొహమ్మద్ ప్రవక్త (సఅసం) అందరు కోసం ప్రచార ఉద్యమంలో బాగంగా నేడు జమాఅతె ఇస్లామి హింద్ సెంట్రల్ మహిళా శాఖా ఆధ్వర్యంలో కారుణ్యమూర్తి ప్రవక్త ముహమ్మద్ (స అ స) జీవిత విశేషాలపై వెలువడిన గీటురాయి ప్రత్యేక సంచికను సెంట్రల్ అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ , మహిల సభ్యులు షహెదా, నస్రీన్. హాజిరా ,సమీనా కౌసర్, తహేసీన్ , నేహ , జబీన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన మహిళా సమావేశం లో అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ ముహమ్మద్ (స) మానవాళికి మార్గదర్శిగా అల్లాహ్ పంపిన దైవ ప్రవక్త అని అన్నారు. ఆయన జీవితం అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన బోధనలు యావత్ ప్రపంచానికి ప్రభావితం చేశాయి మానవ జీవితంలోని సమస్త రంగాల్లో ఆయన మార్గదర్శకం చూపారు అన్నారు. మత సహనానికి మరుపేరు మరియు అంతర్జాతీయ శాసనానికి ఆద్యుడు ముహమ్మద్ ప్రవక్త (స), ఆయన బోదనలు నేటి సమాజంలో మానవాలికి రక్షణ కవచనలుగా ఉపయొగపడతాయిని అన్నారు, ప్రమఖ చారిత్రక పరిశోధకులు మైఖేల్ హార్ట్ 100 మంది ప్రముఖుల జీవిత చరిత్ర లను అధ్యయనం చేసి ప్రధమ స్థానంలో మొహమ్మద్ ప్రవక్త గారిని పేర్కొనడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ భబిచంద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** రఘునాథపాలెం మండలం, లచ్చిరాంతండా మాజీ సర్పంచ్ భబిచంద్ మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. భబిచంద్ మృతి వారి కుటుంబానికి, బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కృషి చేసిన భబిచంద్ సేవలు మరువలేనివని అన్నారు. ప్రజలతో కలిసిమెలిసి పనిచేసిన నాయకుడిగా ఆయన గుర్తుండిపోతారని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుండేవారని అన్నారు. భబిచంద్ మరణం బాధాకరమని వారి కుటుంబానికి నామ నాగేశ్వరరావు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం కలిగించాలని ప్రార్థించారు.

## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం బ్యూరో, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ సూచనల ప్రకారం చేసిన డిజైన్ ల ప్రకారం నిర్మాణం పక్కాగా జరగాలని, రైతులకు ఇబ్బందులు కలగవద్దని మంత్రివర్యులు నిధులు మంజూరు చేశారని, పనులు నాణ్యతతో సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతతో పనులు పూర్తి చేయాలని, ఏజెన్సీ వారు అదనపు బృందాలు ఏర్పాటుచేసుకొని, వ్యవసాయ సీజన్ లోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. రైతుల వ్యవసాయ ఉత్పత్తుల ధరలు, వివరాలు తెలిపేలాగా ఎల్ఈడీ బోర్డులు, విశాలమైన పెద్ద పెద్ద షెడ్ లు, సరుకు నాణ్యత తెలిపే గ్రెడింగ్ యంత్రాలు, తేమశాతం నిర్ధారించే మిషన్లు, స్వచ్ఛమైన త్రాగునీటి కోసం ఆరు ప్రాంతాలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్లు, నాలుగు టాయిలెట్ కాంపెక్స్ లు, రైతుల ఆరోగ్య సమస్యలకు హెల్త్ సెంటర్, ఇస్కాన్ సహకారంతో రుచికరమైన భోజన వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ హనుమంతరావు, వైస్ చైర్మన్ రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దారు సైదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గురువులు సమాజ మార్గనిర్దేశకులు

### మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** భారతదేశ మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఐదు న దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం తో పాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న తరుణాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదని, మనకు మార్గనిర్దేశం చేసే వారు గురువులేనన్నారు. ఒక మంచి గురువు తరం భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగి ఉంటారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు తన ఆలోచనలతో, తత్వబోధనలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఆయన పాఠాలు, తత్వాలు నేటికీ సమాజాన్ని మార్గనిర్దేశం చేస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు గురువుల పట్ల మరింత గౌరవం చూపాలని, పాఠశాలలు, కళాశాలలు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి వేదికలగా మారాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టాలని కోరారు. డిజిటల్ యుగంలో ఆన్లైన్ లెర్నింగ్ పెరిగిన, జీవన విలువలను అందించేది గురువులే అని, గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న గురువులకు మరింత ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఒక మహోన్నతమైన సేవ అని మన సమాజ అభివృద్ధి, దేశ ప్రగతికి కోసం విద్యా వెలుగులు పంచుతున్న గురువులకు నామ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం



**ఖమ్మం బ్యూరో, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్):** కల్లూరు మండలం, లింగాల గ్రామ వాస్తవ్యులు, మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ సోదరుడు, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ మోహన్ బాబు మృతి పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. మంచి భవిష్యత్తు ఉన్నప్పటికీ మోహన్ బాబు చిన్న వయస్సులోనే మృతి చెందటం బాధాకరమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత జీవితంలోనూ మృదు స్వభావంతో అందరితో నవ్వుతూ పలకరిస్తూ, కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తిత్వం మోహన్ బాబుదని నామ గుర్తుచేశారు. శోకతప్తులైన వారి కుటుంబానికి దేవుడు ధైర్యం, శక్తి ప్రసాదించాలని కోరుతూ నామ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# 10న జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రాక

## డిసిసి అధ్యక్షులు దుర్గాప్రసాద్



ఖమ్మం టౌన్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్): ఈ నెల 10 న జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగరి ప్రీతం రానున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు.గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం. బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరు అయినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ ఈనెల 9 తేదీన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగరి ప్రీతం పర్యటనను జయప్రదం చేయాలని. దళితులకు సామాజిక న్యాయం. ఆర్థిక న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు అనేక విధాలుగా న్యాయం జరిగిందని ఆరోజు ఇందిరా గాంధీ దళితులకు భూమి పంచడం కానివ్వండి దళితులకు ఇండ్లు ఇచ్చినది పార్టీ అంతేకాదు దళితులను రాజకీయంగా ఎంతో ఉన్నత స్థాయిలో ఉంచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ దానికి ఉదాహరణ ఈరోజు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఉండడం తెలంగాణ రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి పదవి అసెంబ్లీ స్పీకర్ పదవి మంత్రి మండలి నలుగురికి దళితులకు అవకాశం ఇచ్చినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు న్యాయం జరిగిందని. కాంగ్రెస్ అంటేనే దళితుల పార్టీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలుపు కోసం ప్రతి ఒక్క దళితులు కష్టపడి పనిచేయాలని ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణను సమస్య పరిష్కరించి ఎస్సీలలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మాట ఇచ్చిన పార్టీ నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ ఈనెల 10 వ తేదీన జరగబోయే దళిత సదస్సుకి విచ్చేయుచున్న రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు అయిన ప ప్రీతం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# సంచలన నిర్ణయం తీసుకున్న భారత సీనియర్ స్పిన్నర్




**స్పోర్ట్స్ న్యూస్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్): భారత సీనియర్ క్రికెటర్ అమిత్ మిశ్రా క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్టు గురువారం ప్రకటించాడు. దాదాపు 25 ఏళ్ల ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌కు ముగింపు పలికాడు. గాయాలు, యువ క్రికెటర్లకు అవకాశాలు ఇవ్వడానికే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్టు 42 ఏళ్ల అమిత్ మిశ్రా తెలిపాడు. 'క్రికెట్‌లో నా ఈ 25 ఏళ్ల జీవితం చిరస్మరణీయమైంది. క్రికెట్‌కు నాకు లెక్కకు మించిన జ్ఞాపకాలను ఇచ్చింది. ఎన్నో పాఠాలు నేర్పింది. మైదానంలో ప్రతి క్షణం నాకు అమూల్యమైనది. నాకు మద్దతుగా నిలిచిన వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా నా ప్రయాణాన్ని అందమైన జ్ఞాపకంగా మార్చిన అభిమానులకు ధన్యవాదాలు'అని మిశ్రా ఓ జాతీయ మీడియాతో తెలిపాడు.**

**2003లో మిశ్రా అంతర్జాతీయ కెరీర్ ప్రారంభించాడు. 2017లో చివరి ఇంటర్నేషనల్ మ్యాచ్ ఆడాడు. భారత్ తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20లు ఆడిన అతను మొత్తం 156 వికెట్లు తీశాడు. ఐపీఎల్‌లో కూడా మిశ్రాకు మంచి రికార్డు ఉంది. 162 మ్యాచ్‌ల్లో 174 వికెట్లు తీశాడు. లీగ్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అతనిది 7వ స్థానం. ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు హ్యాట్రిక్ తీసిన ఏకైక బౌలర్‌గా రికార్డు అతని పేరిటే ఉంది. గతేడాది ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు ఆడిన అతను రాజస్థాన్ రాయల్స్‌తో చివరి మ్యాచ్ ఆడాడు. ప్లేయర్‌గా క్రికెట్‌కు దూరమైనప్పటికీ మిశ్రా కోచింగ్‌పై ఆసక్తిగా ఉన్నాడు. కోచింగ్,మెంటరింగ్, కామెంటరీ ద్వారా క్రికెట్‌తో సంబంధాన్ని కొనసాగించాలని భావిస్తున్నాడు.**

# మాజీ క్రికెటర్ శిఖర్ ధావన్‌కు ఝులక్..

## నోటీసులు ఇచ్చిన ఈడీ



**స్పోర్ట్స్ న్యూస్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్): భారత్ మాజీ డ్యాషింగ్ ఓపెనర్ శిఖర్ ధవన్ బిగ్ షాక్ తగిలింది. ఈ మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనకు ఇవాళ నోటీసులు జారీ చేసింది. 1 ఎక్స్ బెట్ అనే అక్రమ బెట్టింగ్ యాప్‌తో సంబంధం కలిగి ఉన్నారంటూ మనీలాండరింగ్ కేసులో శిఖర్ ధవన్‌ను ప్రశ్నించనున్నారు. అయితే, 1 ఎక్స్ బెట్ సంస్థతో అతడు ఎండార్స్‌మెంట్లు చేసుకున్నాడని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలోనే విచారణలో భాగంగా ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద శిఖర్ ధవన్ స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనున్నారు. అయితే, గత నెలలో భారత మాజీ క్రికెటర్ సురేష్ రైనాను కూడా ఈడీ ఇదే కేసులో ప్రశ్నించింది. అనేక మంది పెట్టుబడిదారులను మోసం చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న 1 ఎక్స్ బెట్ యాప్ సంస్థపై ఈడీ విస్తృతంగా విచారణ చేపడుతోంది. కాగా, ఇటీవల కేంద్ర ప్రభుత్వం రియల్ మనీ ఆన్‌లైన్ గేమింగ్‌ను నిషేధించే చట్టాన్ని తీసుకొచ్చింది. యువత వ్యసనాలు, ఆర్థిక మోసాలను నిరోధించేందుకు కేంద్రం ఆలైన్ బెట్టింగ్ యాప్స్ విషయంలో కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.**

# మీమర్సే నాకు ఇన్‌స్పిరేషన్..

## హీరో శ్రీవిష్ణు



మూవీ న్యూస్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్): యంగ్ హీరో శ్రీవిష్ణు రీసెంట్‌గా 'సింగిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకున్నాడు. కేతిక శర్మ, ఇవానా హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించగా.. పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. ప్రజెంట్ ఈ హీరో రెండు, మూడు చిత్రాలు లైన్లో పెట్టినట్లు తెలుస్తుండగా.. వీటిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. యంగ్ హీరోయిన్ శివాని నాగరం, మౌళి కాంబినేషన్‌లో తెరకెక్కిన 'లిటిల్ హార్ట్స్' సినిమా సెప్టెంబర్12న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్‌లో జోరు పెంచారు చిత్ర బృందం. అయితే.. తాజాగా ఈ చిత్ర ప్రమోషన్స్‌లో పాల్గొన్న హీరో శ్రీవిష్ణు సోషల్ మీడియా మీమర్స్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు.

'నిజం చెప్పాలంటే మీమర్సే నాకు ఇన్‌స్పిరేషన్.. ఎందుకంటే మనం బయట చాలా నెగిటివిటీ చూస్తున్నాము, ఫేస్ చేస్తున్నాము. వాటిలో నుంచి మంచి రిలీఫ్ ఇచ్చేది మీ మీమర్సే. అందుకే మీరంతా చిన్నవాళ్లు అయిన కూడా మీరే నాకు ఇన్‌స్పిరేషన్స్. ఏ ఒత్తిడిలో ఉన్నా.. దాని నుంచి మేము బయటకు రావడానికి మీకు తెలియకుండా మీరు ఎంతో దోహదపడుతున్నారు. చదువుల్లో, బిజినెస్‌లలో, కుటుంబ విషయాల్లో మీకు చాలా ప్రాబ్లెమ్స్, కష్టాలు ఉండొచ్చు. కానీ ఇది చెయ్యాలంటే మాత్రం ప్యూర్ హార్ట్ ఉండాలి. అందుకే ప్యూర్ హార్ట్ మీమర్స్ అందరికి కూడా 'లిటిల్ హార్ట్స్' సినిమా తరఫున కంగ్రాట్స్. మమ్మల్ని మీరు ఇంకా ఇంకా నవ్వించాలి' అని తెలిపాడు శ్రీ విష్ణు.

# ప్రభాస్ స్పిరిట్ స్టోరీ లీక్ చేసిన సందీప్ రెడ్డి వంగా..

## ఇది కదా మాకు కావాల్సింది అంటున్న ఫ్యాన్స్



మూవీ న్యూస్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్): పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అప్‌కమింగ్ మూవీస్‌లో స్పిరిట్ ఒకటి. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ సెప్టెంబర్ చివర్లో స్టార్ట్ కాబోతున్నట్లు ఇప్పటికే అప్డేట్ ఇచ్చాడు డైరెక్టర్. అయితే.. 'స్పిరిట్' అనౌన్స్ చేసినప్పటి నుంచి ఈ సినిమా స్టోరీపై నెట్టింట పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇది డార్క్ సూపర్ నేచురల్ థ్రిల్లర్ అని క్రైమ్ థ్రిల్లర్ అంటూ వార్తలు వస్తున్న క్రమంలో రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా మరోసారి ప్రభాస్ సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చాడు.

ఇది సూపర్ నేచురల్ థ్రిల్లర్ కాదు.. కంప్లీట్‌గా ఒక ఇంటెన్స్ పోలీస్ డ్రామా. ఇందులో ప్రభాస్ ఓ సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తాడు అని చెప్పకనే చెప్పేశాడు సందీప్. ప్రజెంట్ ఈ కామెంట్స్ వైరల్ అవుతుండగా.. ఫ్యాన్స్ ఇది కదా మాకు కావాల్సింది అంటూ కామెంట్స్‌తో రచ్చ చేస్తున్నారు. కాగా.. ఈ మూవీ కోసం ప్రభాస్ చాలా కష్టపడుతున్నట్లు తెలుస్తుంది. అలాగే.. యవ్వనంగా కనిపించడానికి చాలా బరువు తగ్గబోతున్నాడని తెలుస్తుంది. ఇక ఈ మూవీలో త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా.. వచ్చే ఏడాది రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు మేకర్స్.

# ఆ హీరోయిన్ నాకు తెలుసని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది

## వెంకీ అట్లూరి ఆసక్తికర కామెంట్స్



మూవీ న్యూస్, 04 సెప్టెంబర్ (కెరటం న్యూస్): మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థపై వచ్చిన లేటెస్ట్ మూవీ 'లోకా: చాప్టర్ 1చంద్ర'. ఇందులో కళ్యాణి ప్రియదర్శన్, నస్లీన్ ప్రధాన పాత్రలో నటించారు. అయితే ఈ సినిమా ఆగస్టు 28న రిలీజ్ అయి బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. అలాగే తెలుగులో ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ కొత్త లోకా పేరుతో రిలీజ్ చేయగా.. ఇక్కడ కూడా విజయం సాధించింది. ఈ క్రమంలో.. తాజాగా, మూవీ మేకర్స్ సక్సెస్ మీట్ నిర్వహించగా.. ఇందులో వెంకీ అట్లూరి పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేశారు.

"లోకా సినిమాను చూశా నాకు చాలా నచ్చింది. రూ.30కోట్లతో వచ్చి రూ.300 కోట్ల రేంజ్ తీశారని అందరూ అంటున్నారు. మలయాళ చిత్రం పరంగా రూ. 30 కోట్లు చాలా ఎక్కువ. దుల్కర్ సల్మాను అభినందించాలి. మలయాళంలో అందరూ గొప్పగా నటిస్తారు. కళ్యాణి ప్రియదర్శన్ గొప్పగా నటించింది. ఆమె నాకు తెలుసని చెప్పుకోవడానికి గర్వంగా ఉంది. యాక్షన్ సీన్స్‌లో ఆమె చేసిన తీరుకి హ్యాట్సాఫ్. ఓ ముఖ్యమైన విషయం చెప్పాలి. ఆగస్టులో నాగవంశీ ఓ సినిమా వల్ల మాట పడ్డాడు. అదే నెల చివర్లో హిట్‌తో గట్టి సమాధానం ఇచ్చాడు. దటీజ్ నాగవంశీ" అని చెప్పుకొచ్చారు. ఇక ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.